మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :155 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 01-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఆ విషయంలో పటేల్‌నే ఫాలో అవుతాం..



నమస్తే హైదరాబాద్ : భారత తొలి ఉపప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రధాని నరేంద్రమోదీ ఘన నివాళు లర్పించారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ దగ్గర పుష్పాంజలి ఘటించారు. అనంతరం, సర్దార్ సేవలను గుర్తుచేసుకుంటూ జాతి సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేశారు. ఒకే దేశం %-% ఒకే లక్ష్యంతో ముందుకెళ్లినప్పుడే.. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి నిజమైన నివాళి అర్పించినట్టు ప్రధాని మోదీ అన్నారు. పటేల్ బాటలోనే ఎన్డీఏ సర్కార్.. ఒకే దేశం %-% ఒకే పాలసీ విధానంతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. వన్ నేషన్-వన్ సివిల్ కోడ్-వన్ ట్యాక్స్-వన్ రేషన్.. మాదిరిగానే దేశం బలోపేతం కోసం వన్ నేషన్-వన్ ఎలక్షన్ నిర్వహిస్తామన్నారు.

## ఇకపై ఆ సాహసం చేయలేరు..



నమస్తే హైదరాబాద్ : గుజరాత్‌లోని కచ్ తీరంలో గస్తీ కాస్తోన్న సరిహద్దు భద్రతా దళం ( బీఎస్ఎఫ్ ) జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలను జరుపుకున్నారు. నేవీ బోట్?లో కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతానికి చేరుకున్న మోదీ.. లక్కీ నాలా వద్ద మోహరించిన బీఎస్ఎఫ్ సైనికులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సైనికులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కొందరికి స్వయంగా ఆయనే తినిపించారు. ప్రధాని మోదీ కూడా బీఎస్ఎఫ్ యూనిఫామ్ ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. సైనికులతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడంతో తన దీపావళి తియ్యదినం మరింత పెరిగిపోతుందని సైనికులతో మోదీ అన్నారు. కచ్, సర్ క్రీక్ సరిహద్దులో రక్షణగా సుశిక్షితులైన సైనికులు ఉన్నారని బీఎస్ఎఫ్ జవాన్లపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. సర్ క్రీక్ ప్రాంతం వైపు పాకిస్థాన్ కన్నెత్తి చూసే సాహసం చేయదని.. ఇక్కడ రక్షణగా సుశిక్షితులైన సైనికులు ఉన్నారని వారికి తెలుసని ప్రధాని మోదీ అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్తాన్‌కు మన సైనికులు తగిన బుద్ధి చెప్పారంటూ పేర్కొన్నారు. సర్ క్రీక్‌పై దాడి చేయాలని గతంలో శత్రు దేశాలు చేసిన కుట్రలను భారత సైనికులు తిప్పి కొట్టారని.. ఇకముందు ఎవరూ ఆ సహసం చేయలేరని పేర్కొన్నారు. ఇకపై భారత్ ఒక అంగుళం భూమిని కూడా వదులుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో కాపలాగా ఉన్న సైనికులకు తన తరపున, దేశ ప్రజలందరి తరపున మోదీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడం అనవాయితీ వస్తోన్న విషయం తెలిసిందే.

## దీపావళి నాడు మరో శుభవార్త తెలిపిన తెలంగాణ ప్రభుత్వం



నమస్తే హైదరాబాద్ : సిద్దిపేట : హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి నాడు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్‌లోని 100 పడుకల ఆస్పత్రిని 250 పడకల ఆస్పత్రిగా మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు దీపావళి కానుకగా ప్రకటించింది. రూ. 82.00 కోట్లను రేవంత్ ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మేరకు రాష్ట్ర హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేసింది.. హుస్నాబాద్‌కి 250 పడకల ఆస్పత్రి రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. హుస్నాబాద్ ఆస్పత్రిని 250 పడకల ఆస్పత్రిగా మార్చడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: రేవంత్, కేసీఆర్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. "చీకట్లను ఛేదిస్తూ.. మార్పును ఆశిస్తూ.. వెలిగిన దీపం జన జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆశిస్తూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి" అని రేవంత్ ఆకాంక్షించారు.

అజ్ఞానాన్ని తొలగించే పండుగ..

ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని మూర?త్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కేసీఆర్ ప్రార్థించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తన అధికారిక ఎక్స్ అకౌంట్లో దీపావళి సందర్భంగా ఓ పోస్ట్ చేశారు. "రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు. చీకటిని తరిమి జీవితంలో వెలుగులు నింపే పండగ దీపావళి. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానం పై జ్ఞానం.. సాధించిన విజయానికి ప్రతీక దీపావళి. శ్రీమహాలక్ష్మి అమ్మవారు అనుగ్రహంతో ఈ పండుగ వేళ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండి, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పాలిటిక్స్ నుంచి వెళ్లిపోవాలనుకున్నా..



నమస్తే హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. నెట్టింట చాలా యాక్టివ్‌గా ఉంటారన్న విషయం అందరికీ తెలిసిందే. నిత్యం సమాజంలో జరిగే రాజకీయ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో స్పందించే కేటీఆర్.. అప్పుడప్పుడు నెటిజన్లతో ముచ్చటిస్తుంటారు. ఆస్క్ కేటీఆర్ (%ూాంఎ ఖు=%) అనే హ్యాష్ ట్యాగ్‌తో.. నెటిజన్లు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తుంటారు. దీపావళి సందర్భంగా గురువారం (అక్టోబర్ 31న) కూడా ఆస్క్ కేటీఆర్ పేరుతో నెటిజన్లతో కాసేపు మాట్లాడారు. ఈ క్రమంలో.. నెటిజన్లు సంధించిన చాలా ప్రశ్నలకు కేటీఆర్ తనదైన శైలిలో ఒపిగ్గా సమాధానాలు తెలిపారు.ఈ క్రమంలోనే.. తెలంగాణ రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలు దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో తనకు ఇప్పటికీ కూడా అర్థం కావట్లేదంటూ.. ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఎమోషనల్ అయ్యారు. తన రాజకీయ జీవితంలో తన కుటుంబసభ్యులు, పిల్లలు ఎంతో ఇబ్బంది పడ్డారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఒకానొక దశలో రాజకీయాల నుంచి వెళ్లిపోవాలని అనుకున్నట్టు వివరించారు. కానీ ప్రజల కోసం నిలబడి.. పోరాడాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే తాను ఈరోజు ఇలా ఉన్నానని చెప్పుకొచ్చారు.ఇదే క్రమంలో.. కేసీఆర్ ఆరోగ్యంపై ఓ నెటిజన్ అడిగి ప్రశ్నకు కేటీఆర్ సమాధానం ఇచ్చారు. కేసీఆర్ చాలా ఆరోగ్యంగా ఉన్నారని... తమకు రోజూ మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. 2025 తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కొంత సమయం ఇస్తున్నారని తెలిపిన కేటీఆర్.. నిజం చెప్పాలంటే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి అంటూ ఏమీ లేదంటూ విమర్శించారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టేది లేదంటూ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. తర్వాత పార్టీ మారిన నేతలకు ప్రజలే బుద్ధి చెప్పనున్నారని కేటీఆర్ తెలిపారు. పార్టీ మారిన 10 స్థానాల్లో త్వరలోనే ఉప ఎన్నికలు వస్తాయని.. ఆయా స్థానాల్లో మళ్లీ బీఆర్ఎస్ నేతలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..



నమస్తే హైదరాబాద్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్టు ఇప్పటికే పలువురు ప్రభుత్వ పెద్దలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. ఈసారి మాత్రం కేవలం సొంత జాగా ఉన్న వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో కూడా రేషన్ కార్డు ఉన్నవారినే పరిగణలోకి తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం.

అయితే.. గత మార్చిలో భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో.. ఇండ్ల మంజూరు ప్రక్రియ వాయిదా పడింది. అయితే.. సొంత జాగా లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి మరీ ఇల్లు నిర్మించి ఇస్తామని తొలుత ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ఏడాది మాత్రం సొంత జాగా ఉన్నవారికే ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. కాగా.. ఇప్పుడు అదనంగా రేషన్‌కార్డును కూడా పరిగణలోకి తీసుకుని.. కార్డు ఉన్నవారికే ఇండ్లు మంజూరు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

అయితే.. సర్కారు పెట్టనున్న ఈ నిబంధన వల్ల.. రేషన్‌కార్డు లేనివారికి నిరాశ ఎదురయ్యారు అవకాశం ఉంది. దీంతో.. వాళ్లను ప్రభుత్వం మీద వ్యతిరేకత కూడా వచ్చే అవకాశం ఉంది. దీంతో.. తుది నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం తర్జన భర్జన పడుతున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఇళ్లు

2లో

## 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రైతు బిడ్డ



నమస్తే హైదరాబాద్ : ఉద్యోగం సాధించటమనేది చదువుకున్న ప్రతి ఒక్కరి కల. ఇక ప్రభుత్వ ఉద్యోగానికి డిమాండ్ ఏ మేరకు ఉంటుందో అందరికీ తెలిసిందే. ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమనేది చాలా కష్టమైన పని. తమ కలల కొలువు సాధన కోసం యువత నిరంతరం శ్రమిస్తారు. రాత్రి పగలు లెక్క చేయకుండా కష్టపడి చదువుతుంటారు. అయితే ఉద్యోగ వేటలో అందరూ సక్సెస్ కాలేకపోవచ్చు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకటికి రెండు మూడు సార్లు ప్రయత్నిస్తే కాని ఉద్యోగం రాని పరిస్థితి.ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్లు వేయట్లేదని.. అడపాదడపా వేసినా ఒకటి రెండు మార్కులతోనే జాబ్ మిస్సవుతోందని నిరాశతో ప్రైవేటు రంగంవైపు కొందరు యువత మొగ్గు చూపుతారు. అటువంటి ఈ రోజుల్లో.. ఓటమి ఎదురైనా ఎలాంటి

2లో

## 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రైతు బిడ్డ

అసంతృప్తి చెందకుండా ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించి విజయం సాధించాడు ఓ యువకుడు. ఎలాంటి కోచింగ్ లేకుండా.. సొంత ప్రిపరేషన్‌తోనే ఏకంగా ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడకు చెందిన సంతోష్ 7 ఉద్యోగాలు సాధించారు. అతడి తల్లిదండ్రులు లచ్చన్న, రాజవ్వలు నిరుపేద రైతులు. తమకున్న చిన్నపాటి వ్యవసాయ భూమిని సాగు చేసి కుమారుడు సంతోష్‌ను చదివించాడు. తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా సంతోష్ సైతం కష్టపడి చదువుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగ వేటలో కొన్నిసార్లు ఫెయిల్ అయినా.. ఏమాత్రం నిరాశ చెందకుండా మరోసారి ప్రయత్నించాడు. ఇలా 2023లో రైల్వేలో పాయింట్‌మెన్, సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్, 2024లో గురుకులాల్లో టీజీటీ, పీజీటీ, జూ.లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. తాజాగా %ఒ+ూాజ%లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికైన సంతోష్ అందులోనే చేరుతానని తెలిపారు. ఇలా ఏడు ఉద్యోగాలు సాధించిన సంతోష్ యువతకు ఆదర్శంగా నిలిచాడు. గతంలో సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ యువకుడు సైతం ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో సత్తా చాటాడు. రెండేళ్ల కాలంలోనే ఏకంగా 15 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాడు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..

మంజూరు చేయాలని కేంద్ర సర్కార్ స్పష్టంగా పేర్కొంటున్న విషయం తెలిసిందే. బీపీఎల్‌ను ధ్రువీకరణకు రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకోనున్న నేపథ్యంలో.. కార్డు ఉన్నవారికే ఇళు ్ల మంజూరు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.

కాగా.. గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏకంగా 80 లక్షల దరఖాస్తులు అందిన విషయం తెలిసిందే. అయితే.. అందులో రేషన్‌కార్డు లేనివాళ్ల దరఖాస్తులే 30 లక్షలు ఉండటం గమనార్హం. దీంతో.. రేషన్ కార్డు లేని వారి దరఖాస్తులను పక్కన పెట్టినట్టు సమాచారం. ప్రస్తుతానికి రేషన్ కార్డు ఉన్న దరఖాస్తులనే పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## దౌపటి అనిల్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీ అధ్యక్షుడు దౌపటి అనిల్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాదులోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా గురువారం విషయం తెలుసుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు,

## మల్లేష్ మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన వీఆర్ఏ పందే న బోయిన మల్లేష్ బుధవారం సాయంత్రం చింత బాయి తండ వద్ద ఆక్సిడెంట్ లో చనిపోయినాడు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతి చెందిన మల్లేష్ మృతదేహానికి నివాళులర్పించి కంటతడి పెట్టారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆ కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు రామ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

## సిబ్బందికి మిఠాయి, జూట్ బ్యాగులను పంపిణీ చేసిన కొండల్ రెడ్డి



పోచారం అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కార్యాలయంలో పోచారం మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల దాదాపు 450 మంది కార్మికులకు, సిబ్బందికి మిఠాయి డబ్బాలను మరియు జ్యూట్ బ్యాగులను అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ దీపావళి నుంచి అందరూ సుఖశాంతులతో ఉంచాలని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అఖిటీ బల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్వైజర్లు గాంధారి అశోక్, పత్తేపు సదనంద్ ,పడమటి వినోద్ రెడ్డి,శ్రీనివాస్, వినోద్,సాయి కిరణ్, నర్సింగ్, సుభాష్, అక్షయ్, చంద్రమౌళి, ప్రవీణ్, సాయి మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 31) మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ భారతప్రధానిగా అతి చిన్నవయసులో ఎన్నికైన తొలి మహిళా ప్రధాని అని,గరీబీ హటావో పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలు బడుగు బలహీన వర్గాల వారికి ఇల్లును,భూములు పంచిన ఘనత ఆమెదని , 20 సూత్రాల పథకం , హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, ఇలా ఎన్నో ఘనవిజయాలు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ,సీనియర్ నాయకులు వెంకట భిక్షం , నాతి వీరమల్లు, పాశం యాదవరెడ్డి, మంగదుడ్ల దశరథ, వల్లాల భాను, షేక్ వలి, షేక్ యాకూబ్, జానీ,అవుల వెంకన్న, కన్నెబోయిన రమేష్, కన్నెబోయిన నాగరాజు,గద్దల సైదులు,కాన్నెబోయిన అంజయ్య, షేక్ అక్బర్ పాషా, కన్నెబోయిన హరీష్, పూర్ణచారి, కనకయ్య, అనంతుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి మరియు మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందిన భౌగోళిగా రాజకీయ నాయకురాలుగా ఇండియన్ నేషనల్ నాయకురాలిగా భారత రాజకీయాల్లో రాజకీయ వేతగా ఆమె ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు భారతదేశంలో భూసంస్కరణ సీలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవారికి భూములను పంచి ఇవ్వడం కాకుండా ప్రతి ఒక్కరికి ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

## పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయుసి




- తుంగతుర్తిలో ఏఐటీయూసీ ఘనంగా 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్
- ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది గుగులోత్ రాజారామ్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 31: పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది గుగులోత్ రాజారామ్ అన్నారు. ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం నేడు తుంగతుర్తి మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్య ఏఐటి యుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ న్యాయవాది రాజారామ్ లు మాట్లాడుతూ ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం 1920 అక్టోబర్ 31న ఎంపైర్ థియేటర్ బొంబాయిలో లాలా లజపత్ రాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రారంభమైన సభ లో సుభాష్ చంద్రబోస్, వివి గిరి, సరోజినీ నాయుడు, సిఆర్ దాస్, జవహర్‌లాల్ నెహ్రూ, నాయకులు పాల్గొని ఏఐటీయూసీ స్థాపించుకోవడం జరిగిందన్నారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో ఈ దేశం నుండి తరిమికొట్టడంలో ఏఐటియుసి కార్మిక సంఘం ముందుండి కార్మికుల ఐక్యం చేసి విరోచితంగా పోరాడిన చరిత్ర ఏఐటియుసి కి ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వతంత్ర అనంతరం పని కి తగిన వేతనం ఇవ్వాలని కార్మికుల సంక్షేమ కోసం అనునిత్యం పోరాటాలు ఏకైక కార్మిక సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, నాయకులు మల్లెపాక సుధాకర్, మల్లెపాక వెంకన్న, బొంకురి జిలేందర్, అవిలయ్య, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్

**నమస్తే హైదరాబాద్ :** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభు వినయ్ కుమార్‌హా గత 4 నెలల నుండి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్, ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని, సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీహా మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్‌హా వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేశారు.ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతనినిహా సస్పెండ్ చేశారని రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికిహా రాచాల కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరో జిల్లా అధికారి నిర్లక్ష్యంపై పిర్యాదు చేస్తామని రాచాల చెప్పారు. ప్రభుత్వం నుండి వేతనం, ఇంటి అద్దె, ఇతర ఖర్చులు(డి ఎ), వాహనం పొందుతున్న అధికారులు ప్రజలకు ఇబ్బందులు పెట్టడం, పిర్యాదులపై స్పందన లేకపోవడం, న్యాయ వ్యవస్థలకు తప్పుడు నివేదికలు ఇవ్వడం పై పిర్యాదు చేస్తామని చెప్పారు. ఆత్మ విమర్శ చేసుకోవాలని ఇబ్బందులు పెట్టే అధికారులను కోరారు.

# విద్యుత్ చార్జీలు పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను తిరస్కరించిన ప్రజా ప్రభుత్వం.

## ప్రజలపై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం,,- పోత్నక్



**నమస్తే హైదరాబాద్ :**
భువనగిరి పట్టణ స్థానిక రహదారి బంగ్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలపై భారం పడకుండా విద్యుత్ విద్యుత్ చార్జీలు పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను తిరస్కరించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సమావేశం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షించారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం 20 వేల కోట్ల కరెంటు చార్జీలను పెంచాలని తెలిపారు గతంలో డిస్కం 2014 -2016 -2017 గృహ వినియోగదారుల నుండి ఫిక్స్ చార్జీలు పెంచారని తెలిపారు కరోనా సమయంలో కూడా పేద మధ్యతరగతి ప్రజల ఇబ్బందులు కూడా అర్థం చేసుకోకుండా ఇష్టం వచ్చినట్టు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను తీవ్రమైన ఇబ్బందులు గురి చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినదుస్తున్నప్పటి గత 10 సంవత్సరాలగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబం రాష్ట్రంపై పడి దోచుకున్న ఏడు లక్షల కోట్ల రూపాయలకు ప్రతినెల మిత్తి చెల్లించుకుంటూ వాళ్లు చేసిన అప్పులు తీర్చుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ప్రజాపాలను కొనసాగుతుందని తెలిపారు, ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటింటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇవ్వడం, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల వరకు పెంచడం ఇప్పటికే అమలు చేయడం జరిగింది మరిన్ని పథకాలను కూడా రానున్న రోజుల్లో వెంటనే అమలు చేస్తూ ఈ టీఆర్ఎస్ పార్టీ నాయకులకు సరైన బుద్ధి ఇప్పటికే ప్రజలు చెప్పారు అసెంబ్లీ ఎన్నికలలో మరియు పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులను చిత్తు చిత్తుగా ఓడించి టిఆర్ఎస్ పార్టీ నాయకులని పరిమితం చేయడం జరిగింది, టిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేయడం సిగ్గుచేటు అని తెలిపారు గతంలో ఒక్కసారి కూడా పేద ప్రజల గురించి ఆలోచించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గురించి ఎల్లప్పుడూ ఆలోచిస్తూ పేద ప్రజలకు సరైన సంక్షేమం అభివృద్ధి వైద్యం విద్య నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారులిఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నారసింహ , రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, రత్నరాజు, తదితరులు పాల్గొనడం జరుగుతుంది

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా పెంట బాలరాజు నేత




**నమస్తే హైదరాబాద్ :**
తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పెంట బాలరాజు నేతను రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ నియమించినట్లు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో ఇదే తెలంగాణ చేనేత ఐక్య వేదికలో గత కార్యవర్గంలో రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కొనసాగుతూ పద్మశాలి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పలు సమస్యల పరిష్కారానికి సహకరించిన నేను నేటి నుండి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆదేశాల మేరకు కమిటీ నిర్ణయం మేరకు ఎక్కడ ఎప్పుడైనా తెలంగాణ చేనేత ఐక్యవేదిక నిర్వహించే సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటానని , పద్మశాలి జాతి చేనేత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతానని నాపై పూర్తి నమ్మకంతో నాకు అప్ప చెప్పిన బాధ్యతను నిర్వీర్యం కాకుండా నా వంతు బాధ్యతలతో పాటు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులంలో చాలామంది నిరుద్యోగ యువతి యువకులు ఉన్నారని వారికి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నిస్తాను. నా యొక్క నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# సొంత ఖర్చులతో రోడ్ మార్గంలో జెసిబి తో చెట్లను తొలగించిన మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని గురువారం చౌడూర్ గ్రామం నుండి కోలుకొండ వెళ్లే రోడ్డు మార్గంలో ఇరుప్రక్కల మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనములు కనబడకుండా వున్నా చెట్లు పొదల వలన గతం నుండి ఇప్పటి వరకు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నివారించేందుకు,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా సొంత ఖర్చుతో తక్షణమే ప్రమాద స్థలాలను గుర్తించి, చౌడూర్ నుండి కోలుకొండ వరకు ఇరుప్రక్కల చెట్లపొదలను జెసిపి సహాయంతో తొలిగించే తక్షణమే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో. మేకల సంపత్,చౌడూర్ గ్రామ నాయకులు వాసర్ల ఐలయ్యరూపాయలు ,మేకల యాదగిరి,ఎలకంటి శోభన్, భూషిగంపల భాస్కర్,గార్దస్ రమేష్ ,గంగారపు సత్తయ్య,వాసర్ల ఉమేందర్,ఇనుముల చంద్రయ్య, దేవర బిక్షపతి,అనంతజు రాములు,మేకల పెద్దాపురం ,తదితరులు పాల్గొన్నారు.



# కొల్లాపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారిగా భన్సీలాల్



**నమస్తే హైదరాబాద్ :**
కొల్లాపూర్ కొల్లాపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారిగా భన్సీలాల్ బుధవారం భాద్యతలను స్వీకరించారు. ఈయన గజ్వేల్ ఆర్డీవో గా పని చేస్తూ కొల్లాపూర్ కు బదిలీ అయ్యారు. ఈనెల 10వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా పీఆర్ఎల్ఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఇన్చార్జి ఆర్డీవో గా యాదగిరి బాధ్యతలను చేపట్టారు. కొత్త ఆర్డీవో భన్సీలాల్ చార్జ్ తీసుకున్నారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న తుర్కపల్లి మండల యువకులు




**నమస్తే హైదరాబాద్ :**
అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని డిఎస్పీ కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో తుర్కపల్లి మండలం గంధ మల్ల, గొల్లగూడెం, ములకలపల్లి గ్రామాలకు చెందిన యువకులు రక్తదానాన్ని చేశారు. గంధ మల్ల గ్రామానికి చెందిన జింకల ఎల్లేష్ యాదవ్ ,వేముల మల్లేష్, కసిర బోయిన మహేష్ , గుండెబోయిన నరేష్, భూనారి మల్లేష్ లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ పాల్గొన్నారు.

# గుండాల మండల ప్రజలకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్



**నమస్తే హైదరాబాద్ :**
గుండాల మండల ప్రజలకు మరియు అధికారులకు దీవాళి శుభాకాంక్షలు తెలిపారు క్రాకర్స్ కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించండి. చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి ఈ పండుగ ప్రతీ కుటుంబంలో వెలుగులు నింపాలని,చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి.దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి.నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు.చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె గుండాల మండలంలో ప్రతి ఇంటా వెలుగులతో నిండాలిని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# శక్తి మిషన్ ఆధ్వర్యం లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు.

**నమస్తే హైదరాబాద్ :** పట్టణం లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల లో శక్తి మిషన్ మరియు జైభీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారం తో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్ తెలిపారు.నవంబర్ 3వ తేదీ ఆదివారం నుండి తరగతులు ప్రారంభం అవుతాయన్నారు విద్యార్థులు,ఉద్యోగులు,రాజకీయ నాయకులు,గృహిణులు మరియు ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తరగతులు ప్రతి రోజు సాయంత్రం 6:30ల నుండి 7:30ల వరకు నిర్వహించబడతాయన్నారు.అడ్మిషన్ కొరకు 9391954727 నెంకు ఫోన్ చెయ్యాలని సూచించారు.

# అండర్ 17 జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు తొండ విద్యార్థి ఎంపిక .



నమస్తే హైదరాబాద్ : తిరుమలగిరి మండలం తొండ గ్రామ హై స్కూల్ విద్యార్థి సంకటి అరుణ్ కుమార్ తుంగతుర్తి హై స్కూల్లో నిర్వహించినటువంటి నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 ఖో ఖో పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. సంకటి అరుణ్ కుమార్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఐ శాంతయ్య, పి ఈ టి పొరెళ్ల వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వీరన్న,వెంకటి, సైదులు, రఘుపతి, రాజు,నాగయ్య తో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తుంగతుర్తి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే మందుల సామేలు



నమస్తే హైదరాబాద్ : దీపావళి పర్వదినం సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ప్రజలందరికి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, పాడి పంట%స్త్ర% లతో వర్ధిల్లాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా కుటుంబ సభ్యులు అవసరమైన జాగ్రత్తలు పాటించాల్సిందిగా శాసనసభ్యులు మందుల సామేలు ప్రజలను కోరారు. ప్రతి ఇంట ఆనందోత్సవాలతో దీపాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను అన్నారు

# కార్తీకమాసంలో ఆలయాల దర్శనానికి ఆర్టీసీ అద్దె బస్సులు.

## చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత



నమస్తే హైదరాబాద్ : : కార్తీక మాసంలో భక్తులు దేవాలయాలను దర్శించుకునేందుకు గాను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చెంగిచెర్ల డిపో నుండి అతి తక్కువ ధరకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దేవాలయాలను దర్శించుకోవడంతో పాటు వివాహాది శుభకార్యాలు అధికంగా ఉన్నందున ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ బస్సులు డిపాజిట్ లేకుండా 10% రాయితీతో అద్దెకు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్తీక మాసం బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి ఆలయం, కొమురవెల్లి మల్లన్న ఆలయం, కొండపోచమ్మ ఆలయం, వెళ్లి తిరిగి డిపో కు చేరుకుంటుందని చెప్పారు. అందులో పెద్దలకు రూ. 500, పిల్లలకు రూ. 300 ఉంటుందన్నారు. ప్రతి శనివారము ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు

# సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలి

## కనీసం మద్దతు ధర 10 వేల రూపాయలు ఇవ్వాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్




నమస్తే హైదరాబాద్ : జిల్లా వ్యాప్తంగా సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు మరియు రైతులతో కలిసి నర్సింహ రైతుల ఇళ్లల్లో తీసుకొచ్చిన పత్తిని పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క రైతు ఎకరానికి 40 నుంచి 45 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలకు అడ్డుగా నిలిచి చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలు లేక అప్పులు ఎక్కువై దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడి అడ్డుకి పావు షేరు అన్న చందంగా పత్తిని రైతులు అమ్ముకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అధికారులు జిల్లాలో 12 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసినామని చెబుతున్న ఎక్కడ సీసీఐ కేంద్రాలలో పత్తిని కొనే నాధుడే లేడని అన్నారు. చాలామంది రైతులు పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలు అవుతున్నామని వడ్డీలు కట్టలేక పోతున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకొని సీసీఐ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి పత్తి నీ కొనుగోలు చేయాలని, మద్దతు ధర క్వింటాకు 10వేల రూపాయలు ఇవ్వాలని, మధ్య దళారీల ఆగడాలను అరికట్టాలని నర్సింహ డిమాండ్ చేసినారు. పత్తి మిల్లులలో మధ్య దళారీలు తీసుకుపోయిన పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు తీసుకుపోయిన పత్తికి వివిధ కారణాలు చూపెట్టి 5000 లేదా 5500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని పత్తి మిల్లుల యజమానుల ఆగడాలను అరికట్టాలని లేనిచో మిల్లుల ముందు పత్తి రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని నర్సింహ హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా సిపిఎం శాఖ కార్యదర్శి బొడ ఆంజనేయులు, పార్టీ సభ్యులు రాగుల పోశయ్య, రాగుల కిష్టయ్య, గ్రామ రైతులు పల్లెర్ల బాలస్వామి, కర్కి బాలరాజు, వడ్డబోయిన సత్తయ్య, ఇక్కిరి సోమలు, మంగ శ్రీశైలం, డప్పు కిష్టయ్య, ఎక్కిరి పర్వతాలు, పసుల ఇన్ సెంట్, మంగ సత్తయ్య, మాదాని ప్రసాద్, మంగ సాయిలు, కర్కి బాలయ్య, కర్కి శంకర్, పల్లెర్ల జమాల్, కావలి చంద్రయ్య, రాగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విధించిన నూతన విధి విధానం ద్వారానే మిల్లర్లకు వరి ధాన్యం సరఫరా-అదనపు కలెక్టర్ కే సీతారామారావు



నమస్తే హైదరాబాద్ : రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను పౌరసరఫరాల కార్పొరేషన్ కు సమర్పించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు తెలిపారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు పై నూతన విధివిధానాలపై అవగాహన సమావేశాన్ని మిల్లర్లతో నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ....

రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా తీసుకొచ్చిన నూతన విధివిధానాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది అన్నారు. రెండవ రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్నవారు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడవ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీ పెండింగ్ ఉన్నవారు 25 శాతం పెనాల్టీ లేదా 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లు గా ఉన్నవారికి ధాన్యం కేటాయించబడదని అదనపు కలెక్టర్ తెలియజేశారు.

రైస్ మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు.

దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలకు రూ.30/- అలాగే సన్న రకానికి రూ. 40/- చెప్పన అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని జిల్లాలోని గోదాములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరూ వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నరు.

రైస్ మిల్లర్లు తప్పనిసరిగా సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యాన్ని దిగుమతులు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే 127 ప్రారంభం చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులను కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మిల్లర్లు పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు.సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి అందజేసే ప్రక్రియను మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువు నేటితో ముగిసిందని, అందుకు మిల్లర్లు పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ను వెంటనే అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై రాజేందర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, అందరు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలి..

## టి జె యు జిల్లా అధ్యక్షులు యం డి .షానూర్



నమస్తే హైదరాబాద్ : బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, జర్నలిస్ట్ పై తప్పుడు కేసులు బనయించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కొరకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..